- రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయా మండలాల్లో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని వారు కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఒంటిమిద్ది గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్



గుమ్మఘట్టలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



వజ్రకరూరు మండలం కొనకొండ్ల సచివాలయం-2లో బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీ రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- మంత్రి ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి
- వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి విశేష స్పందన

కళ్యాణదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్ అన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ జయం ఫణి, పార్టీ పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, కో ఆప్షన్ మెంబర్ అప్జల్‌తో కలసి మంత్రి ఇంటింటికీ వెళ్లి జగనన్న చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా ప్రజల వద్దకే సంక్షమ పథకాలను అందిస్తున్న ఘనత జగనన్నదేనన్నారు. కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. గతంలో టీడీడీ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుల పెత్తనంతో పేదలకు ఎలాంటి పథకం అందలేదన్నారు. మన ప్రభుత్వంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోనే మూడు వేలకు పైగా పట్టాలతోపాటు ఇళ్లను మంజూరు చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారుగా 2 లక్షలకుపైగా ఉద్యోగాలిచ్చారన్నారు. మాటల గారడీ చేసే టీడీపీ దొంగలు కావాలా?, మీ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి పనిచేసే జగన్ కావాలా మరోసారి ఆలోచించుకోవాలన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా చెప్పుకోవడానికి ఒక్క పథకం లేదన్నారు. రానున్న ఎన్నికలు చంద్రబాబుకు చివరివన్నారు. ఒంటిమిద్ది సచివాలయ పరిధిలోనే రూ.19,32,72,027 నగదు ప్రజా సంక్షేమం కోసం ఖర్చు చేశామన్నారు.అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఒంటిమిద్ది సచివాలయ కన్వీనర్ మంజు, అక్కమాంబ గుడి చైర్మెన్ రాము, వైస్ చెర్మన్ నాగిరెడ్డి, డీలర్ నారాయణ, ఆర్పీలు లలితమ్మ, రాజ్యలక్ష్మి, అనసూయమ్మ, నాయకులు తిరుమల వెంకటేశులు, కిరిటీ, గోపాల్, ఎర్రిస్వామి, సుబ్బరాయుడు, హరి, వన్నూర్‌స్వామి, సచివాలయ సిబ్బంది వలంటీర్లు, పాల్గొన్నారు.

వజ్రకరూరు: ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అభివృద్ధి..సంక్షేమం వేగంగా సాగుతుందని, అవి మరింత వేగంగా కొనసాగాలంటే అది వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని కొనకొండ్ల గ్రామంలోని సచివాలయం-2 లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులతో కలసి వారు సంక్షేమ పథకాల డిస్ప్లే ,బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌హన్‌రెడ్డి కొనసాగాలన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న 610 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నమ్మదగ్గవ్యక్తి కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ,ప్రతి కుటుంబానికీ రూ.ఐదు లక్షల దాకా లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతువిభాగం స్టేట్ కార్యదర్శి వె ంకటరెడ్డి, బీసీ విభాగంజిల్లా అధ్యక్షుడు సీపీవీరన్న, పార్టీ మండలాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రంగనాథ్‌యాదవ్, కొనకొండ్ల మాజీ సర్పంచు దాసరిగోవిందు, బీసీ సెల్ కార్యదర్శి చైతన్యకుమార్, సచివాలయ కన్వీనర్లు , నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ఆదరించండి

రాయదుర్గంటౌన్/రూరల్/గుమ్మఘట్ట: నాలుగున్నరేళ్లలో మాటల్లో కాదు...చేతల్లో అభివృద్ధి, సంక్షేమాన్ని చూపించి పేదల తలరాత మార్చిన ప్రజా పాలకుడు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని, అందుకే బడుగు, బలహీన వర్గాల భవిష్యత్తు కోసం మళ్లీ జగన్ రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని కొలిమివీధిలో ఉన్న 2వ సచివాలయంలో 3,4 వార్డులకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాల లబ్ధిని సూచించే బోర్డును వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కమిషనర్ దివాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస యాదవ్, వలిబాషా, కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ పద్మ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, సచివాలయాల కన్వీనర్ బుజ్జి, కౌన్సిలర్లతో కలసి విప్ ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ ఒక వైపు చంద్రబాబు మరోవైపు రాయదుర్గంలో అపద్దాల కాలవ ప్రజలను మభ్యపరుస్తూ, కపట నాటకాలతో కాలం వెల్లదీస్తున్నట్లు ధ్వజమెత్తారు. టీడీపీ దొంగలను ఏమాత్రం నమ్మకుండా ప్రజలకు మంచి చేస్తున్న జగనన్న సీఎంగా మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ మేకల శ్రీనివాసులు, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు,శ్రీలక్ష్మి, డిష్ గోవిందు, ఫక్ఱుద్దీన్, పెద్ద వన్నూరుస్వామి, కోఆప్షన్ సభ్యుడు నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోరంట్ల సత్యనారాయణ, బషీర్ అహ్మద్, నిజాముద్దీన్, గంగాధర్, కొలిమిఆనంద్ పాల్గొన్నారు.

- రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల కన్వీనర్ హొన్నె మల్లికార్జున, సర్పంచ్ దురుగమ్మతో కలసి విప్ శుక్రవారం పార్టీ జెండా ఆవిష్కరించి, అంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉడేగోళం సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ, అభివృద్ధి పథకాల కోసం మా ప్రభుత్వం రూ. 28.50 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసిందన్నారు. రేకులకుంట శివారెడ్డి, ఉడేగోళం పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, బసవరాజు, జయణ్ణ, ధరణేష్ , అప్పాజి, టెంకాయల మల్లికార్జున, ఉలుగప్ప, సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, వైస్ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, మఠం నగేష్ , హనుమంతరాయుడు, ఆర్ఎంపీ జయణ్ణ, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున , రాయపంల్లి రామాంజనేయులు, రాయంపల్లి నగేష్ , ఎంపీడీఓ వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి , వలంటీర్లు, నాయకులు పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండల కేంద్రంతో పాటు ,75 వీరాపురం గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి సంక్షేమ క్యాలెండర్‌ను, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కాంట్రాక్టర్లు ఆర్వీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ శాస్త్రవేత్తగా ఎదగాలి

రాయదుర్గంటౌన్: శాస్త్రీయ దృక్పథంతో ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదిగి దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో జన విజ్ఞాన వేదిక(జేవీవీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను విప్ విడుదల చేశారు. విప్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయతతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జేవీవీ నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ: జేవీవీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికి నిర్వహించే చెకుముకి టాలెంట్‌టెస్ట్-2023 శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. జేవీవీ తాలుకా కోఆర్డినేటర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: స్థానిక కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని జన విజ్ఞాన వేదిక జోనల్ కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. జోన్ పరిధిలోని ఆరు మండలాల్లో సుమారు 6,000 మంది విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

గుమ్మఘట్ట: మండల కేంద్రంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, ఎంపీటీసీలు మారెక్క, గోవిందు, కాంట్రాక్టర్లు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి,ఆర్వీ కాంతారెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పారదర్శక పాలన

వజ్రకరూరు: పారదర్శకత పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్ర వారం మండలంలోని కొనకొండ్లలో రెండోరోజు సచివాలయం-3 పరిధిలో గడ ప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ప థకాల బుక్‌లెట్ అందజేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పేదల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాలని కోరా రు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న,ఎంపీపీ రమావత్‌దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుశీలమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, నాయకులు దాసరి గోవిందు, రంగనాథ్ యాదవ్, చైతన్య కుమా ర్, వడ్డె లింగరాజు, వాల్మీకి గోవిందు, తేజేశ్వరరెడ్డి, అమర్‌నాథ్, అధికారులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కొనకొండ్లలో రైతులకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఏఓ మధుకర్, సిబ్బంది, ,వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాయదుర్గంటౌన్/కళ్యాణదుర్గం: రాయదుర్గం ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలపై శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటలకు వరకూ 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. 9959225863 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. అలాగే కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో పరిధిలోని ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలపై శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటలకు వరకూ 9959225862కు ఫోన్ చేయాలని డిపో మేనేజర్ రామచంద్ర తెలిపారు.

టపాసుల దుకాణాల్లో తనిఖీ

రాయదుర్గంటౌన్/కళ్యాణదుర్గం: రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ దుకాణాలను శుక్రవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుస్మిత ఆకస్మిక తనిఖీ చేపట్టారు. డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రతాప్, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వీఆర్‌ఓ ఉమేష్, ఫైర్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయ కేంద్రాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశులతో కలసి ఆర్డీఓ పరిశీలించారు. అధిక ధరలకు టపాసులను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

టమాట బాక్సుల కాల్చివేత

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కొండాపురంలో శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని దుండగులు పొలంలో టమాట బాక్సులు, డ్రిప్పు పైపులు కాల్చివేశారు. రూ.80 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు శ్రీనివాసులు వాపోయాడు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రైతు ఆత్మహత్య

బ్రహ్మసముద్రం: అప్పులబాధ తాళలేక రైతు కురుబ ఉమాపతి (55) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగిరెడ్డిపల్లికి చెందిన ఉమాపతి ఐదు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశాడు. పంట ఎండిపోవడంతో అప్పులు తీర్చే మార్గ కానరాక పొలంలోని చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

సంక్షిప్త సమాచారం

ఆటో బోల్తా .. ముగ్గురికి గాయాలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం- గంగవరం గ్రామాల మధ్య ఆటో బోల్తా పడి ముగ్గురు గాయపడ్డారు. వివరాలు.. ఉరవకొండ, గుంతకల్లు పట్టణానికి చెందిన కొందరు సొంత ఆటోలో శుక్రవారం ఉదయం కళ్యాణదుర్గానికి వచ్చి మారెంపల్లి కాలనీలో బంధువు అమీర్ బాషా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం అదే ఆటోలో వెళ్తుండగాఅదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొంది. ప్రమాదంలో చాంద్ బాషా, గౌసియా, హాజియా కు గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో వారిని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా చాంద్‌బాషాకు తీవ్ర గాయాలవడంతో అనంతపురం తరలించారు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ డీలర్ నిర్లక్ష్యంపై ఫిర్యాదు

ఉరవకొండ: ప్రభుత్వం ప్రతి నెలా ఇంటి వద్దకే బియ్యం అందిస్తున్నా 8వ వార్డులో డీలర్, ఎండీటీ ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా తమ వార్డుకు బియ్యం అందడం లేదని మహిళలు వాపోయారు. శుక్రవారం తహసీల్దార్ శ్రీధర్‌మూర్తికు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ వెంటనే స్టోర్ డీలర్, ఆపరేటర్‌ను పిలిచి బియ్యం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నాటుసారా విక్రయిస్తే చర్యలు

కూడేరు: నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని సెబ్ సీఐ రవిచంద్ర, తహసీల్దార్ శేషారెడ్డి హెచ్చరించారు. మండలంలోని కలగళ్ల, మరుట్ల, ఉదిరిపికొండ తండాలో కర్ణాటక మద్యం, సారా విక్రయించే నలుగురిని శుక్రవారం తహసీల్దార్ ఎదుట సీఐ బైండోవర్ చేశారు.

15 వరకూ పప్పుశనగ విత్తుకోవచ్చు

కణేకల్లు: ఈనెల 15 వరకూ పప్పుశనగ విత్తుకోవచ్చునని ఏఓ శ్రవణ్‌కుమార్ సూచించారు. మండలంలోని గరుడచేడులో ఉన్న వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి పొలంలో శుక్రవారం పప్పుశనగ విత్తు ప్రక్రియపై ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బొమ్మనహాళ్: మండలంలోని ఉంతకల్లు గ్రామానికి చెందిన కె.ఎర్రిస్వామి (30) గురువారం విద్యుత్ స్తంభంపైనుంచి కిందపడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కురుబ సంఘం అధ్యక్షుడు పరమేశ్వర, విద్యుత్ ఏఈ లక్ష్మీరెడ్డి, లైన్‌మాన్ బసవరాజు, కురుబ సంఘం నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఏఈ లక్ష్మీరెడ్డి రూ.1.50 లక్షలు, లైన్‌మాన్ బసవరాజు రూ.3 లక్షల వంతున ఆర్థికసాయం అందజేశారు.

అవినీతి ఆరోపణలపై విచారణ

కణేకల్లు: కణేకల్లు హెచ్చెల్సీ సబ్‌డివిజన్‌లో పని చేస్తున్న ఏఈఈ అల్తాఫ్, లస్కర్ నాగప్పపై వస్తున్న అవినీతి ఆరోపణలపై శుక్రవారం అనంతపురం హెచ్చెల్సీ ఎస్ఈ ఎస్.రాజశేఖర్, ఈఈ ఎంవీ రమణారెడ్డి విచారణ చేపట్టారు. కణేకల్లు సబ్ డివిజన్ డీఈఈ మద్దిలేటి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

డి హీరేహాళ్(రాయదుర్గం): డి హీరేహాళ్ మండలంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశామని ఎంపీపీ ఎం.పవిత్ర అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా శాఖల వారీగా పురోగతి పై అధికారులు చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ పవిత్ర మాట్లాడారు.. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చొరవతో రూ.41 కోట్ల వ్యయంతో చేపట్టిన శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పునరుద్దరణ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. జెడ్పీటీసీ హసీనాబాను, మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.